ప్రజాశక్తి

శుక్రవారం 10 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

తెనాలిలో స్వాగతం పలుకుతున్న శ్రేణులు

తాడేపల్లిలో గఫూర్‌కు అర్జీనిస్తున్న రైల్వే స్థల నివాసితులు

కేంద్రంలో మానవత్వం లేని ప్రభుత్వం

- దానికి వంతపాడుతున్న రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షం
- బిజెపి ఓటమి, రాష్ట్ర సమగ్రాభివృద్ధే సిపిఎం లక్ష్యం
- ప్రజారక్షణ భేరి యాత్రలో కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్
- 15న విజయవాడలో బహిరంగ సభ జయప్రదానికి పిలుపు
- తెనాలి, గుంటూరు, పెదకాకాని, కాజ, మంగళగిరి, తాడేపల్లిలో బహిరంగ సభలు - ఉండవల్లిలో ముగిసిన యాత్ర
- అన్నిచోట్లా యాత్రకు ఘన స్వాగతాలు, సమస్యలపై వినతులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

రాష్ట్ర సమగ్రాభివృద్ధి, కేంద్రంలో బిజెపి ఓటమే లక్ష్యంగా కృషి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో మరింతగా ఉద్యమిస్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ. గఫూర్ అన్నారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న సిపిఎం ఉద్యమాల్లో ప్రజలు కలిసి రావాలని, అందులో భాగంగా ఈనెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజారక్షణ భేరి జాతా గురువారం గుంటూరు జిల్లాలో పర్యటించింది. తెనాలి నుండి గుంటూరు, పెదకాకాని, మంగళగిరి మండలం కాజ, మంగళగిరి పట్టణం, తాడేపల్లి మీదుగా సాగి ముగిసింది. ఈ సందర్భంగా పలుచోట్ల బహిరంగ సభలు నిర్వహించారు. ఆయా సభల్లో గఫూర్ మాట్లాడుతూ కేంద్రంలో మానవత్వం లేని, రాక్షస ప్రభుత్వం అధికారంలో ఉందని, స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నడూ లేనంతగా మైనార్టీలపై ఊచకోతకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. పాలస్తీనా భూభాగం పాలస్తీనియులదేనని మహాత్మా గాంధీ కూడా చెప్పారని, ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు మద్దతు పలకటం శోచనీయమని అన్నారు. ఇప్పటికే 10 వేల మంది పాలస్తీనియులు చనిపోయారని, వారిలో 4500 మంది పిల్లలు, మహిళలున్నారని తెలిపారు. తక్షణమే పాలస్తీనాకు భారత ప్రభుత్వం సంఘీభావం తెలపాలన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి మోడీ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను, బ్యాంకులు, రైల్వే, బొగ్గు గనులు, విమానయానం, బీమా తదితర పరిశ్రమలను హోల్‌సేల్‌గా అమ్మేస్తున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయిస్తే లాభాలు తెచ్చి చూపిస్తామని కార్మికులు చెబుతున్నా కేంద్రం మాత్రం టాటా, జిందాల్ వంటి కార్పొరేట్లకు గనులు కేటాయిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మొండిచేయి చూపుతోందని విమర్శించారు. రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వం 103 మండలాలే ప్రకటించటం సరికాదన్నారు. ప్రకటించిన మండలాల్లోనూ రైతులకు భరోసా ఏమీ లేదన్నారు. బిజెపితో కలిసి జగన్ మూడు రాజధానుల నాటకం అడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 151 మంది ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను వదిలేసి ఇసుక, మట్టి అమ్ముకునే పనిలో, భూ కబ్జాల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు. సమస్యలపై నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా, నోరెత్తితే జైళ్లలో పెడుతున్నారని మండిపడ్డారు. తాము పులులు, సింహాలు అంటూ అధికార, ప్రతిపక్షాలు కీర్తికించుకుంటున్నాయని, కానీ రాష్ట్రాన్ని మోసం చేస్తున్న మోడీ ముందు పిల్లులుగా మారుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్టు వెనుక కేంద్రం హస్తం ఉందనే ప్రచారం ఆ పార్టీలోనూ ప్రచారం అవుతోందని, అయితే బెయిల్‌పై బయటకు వచ్చిన చంద్రబాబు బిజెపికి కృతజ్ఞతలు చెప్పడం సిగ్గుచేటని

▶ 2లో

మిర్చి యార్డులో తీవ్ర ఉద్రిక్తత

- చైర్మన్‌ను ఘెరావ్ చేసిన ముఠా కార్మికులు
- నన్ను చంపేందుకు కుట్ర : రాజనారాయణ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మిర్చి యార్డులో రైతుల నుంచి శ్యాంపిల్స్ పేరుతో మచ్చుకాయలు తీసే విధానాన్ని నిరోధించాలని ప్రయత్నించిన చైర్మన్‌కు ఆదిలోనే చుక్కెదురైంది. మూడునెలల క్రితం బాధ్యతలు చేపట్టిన యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ.. శ్యాంపిల్స్ పేరుతో భారీగా కాయలు తీసుకోవడాన్ని నియంత్రించాలని ఒక ప్రణాళిక రూపొందించారు. ముఠా కార్మికులు, హమాలీల నుంచి వీటిని వెనక్కితీసుకోవడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గురువారం సెక్యూరిటీ గార్డులను కొంతమంది కార్మికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారి మధ్య వివాదం కొనసాగుతుండగా అదే సమయంలో చైర్మన్ రాజనారాయణ యార్డులోకి ప్రవేశించారు.దీంతో యార్డులో చైర్మన్ కారును ముఠా కార్మికులు చుట్టుముట్టి కదలినవ్వకుండా చేశారు. వెంటనే ఆయన పోలీసులను పిలిపిం చడతో వారు రంగ ప్రవేశంచేసి కార్మికులను పక్కకు లాగేశారు. వెంటనే ఆయన తన కార్యాల యంలోకి వెళ్లారు. మచ్చుకాయలు తీసుకోవడం 40 ఏళ్లుగా కొనసాగుతోందని, రైతుల సమ్మతి తోనే తాము తీసుకుంటున్నామని ముఠా కార్మికులు చెప్పారు. అయితే తనపై కొంత మంది బయటవ్యక్తులు కావాలని దాడి చేయించారని, తనను చంపడానికి కుట్ర చేశారని రాజనారాయణ ఆరోపించారు. ముఠా కార్మికుల్లోని కొంత మంది సామాజిక అంశాన్ని తెరపైకి తెచ్చారు. తమ సామాజిక తరగతికి చెందిన వారు గుంటూరు పశ్చిమలో 10 వేలమంది ఉన్నారని, తమను మచ్చు కాయలను తీసుకోనివ్వకపోతే వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా యార్డు ముఠా కార్మికుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి యార్డు చైర్మన్ రాజనారాయణకు మధ్య ఉన్న విభేదాలే ఈ వివాదానికి కారణమని వైసిపి వర్గాల్లో ప్రచారమవుతోంది.

అదృశ్యమైన యువకుడి హత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోడ్డు పక్కన మృతదేహం.. మృతుడు వెంకటేశ్వర్లు (ఫైల్)

సోమవారం మధ్యాహ్నం నుండి కనిపించ కుండా పోయిన యువకుడు గురువారం గ్రామ సమీపంలోని కొండ పక్కన మృతిచెంది పడి ఉన్న ఘటన నరసరావుపేట మండలం ఇక్కుర్తిలో కలకలం రేపింది. కుటుంబీకులు, బంధువుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోపనబోయిన పేరయ్య, ఆదిలక్ష్మి దంప తులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా కుమారుడైన వెంకటేశ్వర్లు (28) పదో తరగతి వరకూ చదువుకుని ఆర్థిక ఇబ్బందుల కారణంగా మానేశాడు. అప్పటి నుండి చిన్నచిన్న పనులు చేసుకుంటూ వస్తున్న వెంకటేశ్వర్లు కొన్నాళ్లుగా నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వార్డు బాయ్‌గా పనిచేస్తూ ఇటీవల మానేసి మరో ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం నుండి వెంకటేశ్వర్లు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం పశువుల మేత కోసం పొలం వెళ్లి వస్తున్న మహిళలకు దుర్వాసన రావడంతో రోడ్డుపక్కన పరిశీలించగా మృతదేహం ఉంది. దీంతో గ్రామ పెద్దలకు చెప్పడంతో వారు పోలీసులకు సమచారం అందించారు. ఘటనా స్థలిని నరసరావుపేట రూరల్ పోలీసులు పరిశీలించి వాకబు చేయగా వెంకటేశ్వర్లు మృతదేహంగా గుర్తించారు. మృత దేహం బాగా పాడవడంతో అక్కడే శవపంచ నామా నిర్వహించి కుటుంబానికి అప్పజెప్పారు. అంత్యక్రియలను ఆ సమీపంలోనే పూర్తి చేశారు. మృతుని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ హాజరత్తయ్య తెలిపారు. తన కుమారునికి స్నేహితులతో వివాదాలున్నాయని, వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని, దీనిపై విచారణ చేసి వారిని శిక్షించాలని మృతుని తండ్రి కోరారు.

మైనింగ్, బ్లాస్టింగ్ వల్ల ఇబ్బందులు పడుతున్నాం

పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణకు ప్రజాభిప్రాయ సేకరణలో జెట్టిపాలెం గ్రామస్తులు

వార్త మెయిన్‌లో

పాలస్తీనాపై కాల్పులను నిలిపివేయండి

- ఇజ్రాయిల్‌కు వామపక్షాల డిమాండ్
- రేపు జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపు

2 లో

కేంద్రంలో మానవత్వం లేని ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. వైసిపి పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పు చేశారని, అయితే సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేరింది మాత్రం రూ.రెండున్నర లక్షల కోట్లేనని, మిగతా డబ్బు ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేల్చాల్సిన సమయం వచ్చిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి జాబితాలలో గణనీయమైన అవకతవకలు ఉన్నాయన్నారు. ఉద్యోగులకు, మున్సిపల్, పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందటం లేదన్నారు. నెలల తరబడి జీతాలు చెల్లించకుంటే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. కేంద్రం ద్వారా పంచాయతీలకు విడుదలయ్యే నిధులనూ దారి మళ్లిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఉపాధి కరువై లక్షల మంది వలసెళ్తున్నారని, సాగునీరు అందక ఎండిపోయిన పొలాలు, నిస్సహాయంగా ఉన్న ఆర్పీకే వ్యవస్థను తాము గమనించామని చెప్పారు. నిరుద్యోగం తాండవిస్తోందని, బిటెక్, ఎంటెక్, ఎంబీఏ చదివిన వారు కూడా ఆటోలు నడుపుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివద్ధి పరిశ్రమల తోనే సాధ్యమని, అవి రావాలంటే కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వాలని, దీనిపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, మైనార్టీలు, బిసిలు ఎవరికీ రక్షణ లేదన్నారు. రాష్ట్రానికి ఏం చేశారని బిజెపి మద్దతివ్వాలో పవన్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎస్సి, ఎస్టిలను ద్రోహం చేసిన వైసిపి, టిడిపి, జనసేనలను ఓడించాలన్నారు. సర్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి మోడీ ఆడమన్నట్లు ఆడుతున్న వైసిపి విధానాలు రాష్ట్రానికి అవసరంలేదన్నారు. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వమని విమర్శించారు. సిఎం వాడుతున్న బాత్‌రూమ్ ఖరీదు రూ.26 లక్షలు అయితే పేదల ఇంటికి రూ.1.80 లక్షలు ఎలా సరిపోతాయన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కొరవడిందని అన్నారు. 400 ప్రాజెక్టులకు పునాది రాళ్లు అంతే ఉన్నాయని, రిజర్వాయర్లలో నీరున్నా వాటిని ఉపయోగించే ప్రణాళికలు లేవని విమర్శించారు. రాష్ట్రంలో ఈ ఏడాది 28 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదని తెలిపారు. విభజన చట్ట ప్రకారం రాష్ట్రానికి ప్రతి ఏటా రూ.2 లక్షల కోట్లు రావాల్సి ఉన్నా వాటి గురించి, వైసిపి, టిడిపి నోరుమెదపట్లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనటానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.

ఉండవల్లి సెంటర్ బహిరంగ సభలో మాట్లా డుతున్న సిహెచ్ బాబురావు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా కుట్ర చేస్తున్నాయన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకే అచ్చేదిన్ వచ్చిందని, అదాని ఆస్తులు రూ.10వేల కోట్ల నుండి రూ.లక్ష కోట్లకు చేరడం ఇందుకు ఉదాహరణని అన్నారు. అయినా బడా బాబులకు పన్ను రాయితీలు ఇస్తున్నారని, తొమ్మిదేళ్లలో రూ.12 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని విమర్శించారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సర్వీస్లను క్రమబద్ధీకరణ, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపుదల, సిపిఎస్ రద్దు తదితర హామీలను జగన్ విస్మరించారన్నారు. సామాజిక న్యాయం అంటూ వైసిపి చేస్తున్న ప్రజా సాధికార యాత్ర అసత్యాల పుట్టని, రాష్ట్రంలో రెండున్నర లక్షల పోస్టులు భర్తీ కాలేదని, వాటిలో 65 వేల పోస్టులు ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సినవేన చెప్పారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దయా రమాదేవి మాట్లాడుతూ కార్మికులకు, పేదలకు నష్టం చేకూర్చే చట్టాలను కేంద్రం తెస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా మారాయని, పంటలకు మద్దతు ధరలు దక్కడం లేదని అన్నారు. కాజా గ్రామంలో 400 ఎకరాలలో కూరగాయలు పంటలు పండిస్తుంటే కనీస మద్దతు ధర దక్కడం లేదని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.భాస్కరయ్య మాట్లాడుతూ దేశంలో నల్లధనాన్ని వెలికితీసి జన్‌ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామన్న మోడీ ఏమైందన్నారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేశారని, రైల్వేలో సీనియర్ సిటిజన్స్‌కు రాయితీ ఎత్తివేశారని విమర్శించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీనిచ్చి వాస్తవంలో 18 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. విపరీతంగా పెరుగుతున్న నిత్యవసరాల ధరలను అదుపు చేయడం లేదని అన్నారు. మైనారిటీలపై దాడులు పెరిగిగాయని, గుజరాత్‌లో ముస్లిములపైన, మణిపూర్లో క్రైస్తవులపైన దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తోందని, భవిష్యత్‌లో కమ్యూనిస్టులపైనా దాడులకు తెగబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తెచ్చిన విద్యుత్ చట్టాన్ని రాష్ట్రంలో అమలుకు వైసిపి ప్రభుత్వం పూనుకుందని, ఫలితంగా విద్యుత్ ఛార్జీలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను దూరం చేస్తోందన్నారు. ప్రభుత్వ తీరుతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు అయోమయంలో ఉన్నారని, ఏకైక రాజధానిగా అమరావతి ఉండాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని స్పష్టం చేశారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలు కేటాయించాలన్నారు. దాదాపు లక్ష కుటుంబాలు ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో తలదాచుకుంటున్నాయని, వాటిని క్రమబద్ధీకరించి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. దళితుల శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని, గతంలో పల్లపు ప్రాంతాలలో ఇచ్చిన నివేశన స్థలాలకు ప్రభుత్వమే మెరకలు తోలించాలని కోరారు. పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్‌కు రూ.రెండు కోట్లు మంజూరు చేసి సాగునీటి సమస్యకు చెక్ పెట్టాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు విస్తరింపజేసి సాగునీటికి ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి ప్రాంతంలో అపార్టుమెంట్లు పెరుగుతున్న నేపథ్యంలో డ్రెయినేజీ వ్యవస్థ పటిష్టతకు చర్యలు చేపట్టాలని, లేకుంటే పంట కాల్వలు మురికి కాల్వలుగా మారి పొలాలన్ని దెబ్బతినే ప్రమాదం ఉందని చెప్పారు.

యాత్రకు స్వాగతాలు.. సమస్యలపై వినతులు.. విధానాలపై కళా ప్రదర్శనలు..

తాడేపల్లిలో ర్యాలీ

ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు తెనాలిలో ఘన స్వాగతం లభించింది. మున్సిపల్ కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామికులు నాయకులకు జేజేలు పలికారు. మార్కెట్ వంతెన నుండి మార్కెట్ కూడలిలోని అన్నాబత్తుని పురవేదికపై వరకు పూలు చల్లుతూ తీసుకెళ్లారు. అనంతరం జరిగిన సభకు సిపిఎం తెనాలి డివిజన్ కార్యదర్శి కె.బాబు ప్రసాద్ అధ్యక్షత వహించారు. యాత్ర బృందానికి సభా వేదికపై ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, డాల్మిల్ వర్కర్స్ యూనియన్, ముఠా కార్మిక సంఘం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక, ది తెనాలి ఎంప్లాయిస్ అండ్ జిడిఎస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ అండ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో డివిల్ కాంతారావు, ఆర్ శివకృష్ణ, వి.ఫణీంద్ర, ఎస్.సుబ్రహ్మణ్యం, కె.రవికుమార్ వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు. రాష్ట్ర నాయకులు నాయకులు వి.శివనాగరాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భవన్నారాయణ, సీనియర్ నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, హుస్సేన్‌వలి, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, పి.జోనేష్, ఎం.సాంబశివరావు, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తొలుత ప్రజానాట్య మండలి కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పెరిగిన నిత్యావసరల ధరలు, సామాన్యులు పడుతున్న కష్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలు, పన్నుల భారాలను కళ్లకు కడుతూ గేయాలు ఆలపించారు. లయబద్దంగా అడుగులు వేస్తూ, వాయిద్యాలతో ఆలపించిన పాటలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెనాలి పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు, వివిధ రంగాలలోని కార్మికులు తిలకించారు. వివిధ రంగాల కార్మికులు తమ సమస్యలపై యాత్ర బృందానికి వినతిపత్రాలిచ్చారు.

గుంటూరు నగరానికి చేరిన యాత్రకు సిపిఎం నగర కమిటీ స్థానిక బిఆర్ స్టేడియం వద్ద ఘన స్వాగతం పలికింది. కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి, జెండాలు చేతబూని, డబ్బు నృత్యాలతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పాతబస్టాండ్ సెంటర్‌లో పార్టీ నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు ప్రజానాట్యమండలి కళాకారుల బృందం ఆలపించిన గేయాలు, నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పెదకాకాని సెంటర్లో సభకు సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజీ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, నాయకులు ఎం.శ్రీనివాసరావు, బి.బాబురావు, యు.శివయ్య, బి.సాంబయ్య, రాంబాబు, జె.అప్పిరెడ్డి, కె.యాకోబు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మంగళగిరి మండలం కాజ టోల్‌గేట్ వద్ద యాత్రకు సిపిఎం కార్యకర్తలు, నాయకులు బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. యాత్ర బృందానికి పుష్ప గుచ్చాలు అందించారు. అనంతరం ర్యాలీగా కాజలోని సుందరయ్య నగర్ వరకు చేరుకొని నాయకులు బి.కోటేశ్వరి అధ్యక్షతన సభ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అచ్యుతరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు కె.నాగేశ్వరరావు, ఎస్.సుమ, ఇ.ప్రతాపరెడ్డి, సత్యమారెడ్డి, మాధవరెడ్డి, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

మంగళగిరి ఆటోనగర్ సమీపంలోని ఆల్ఫా హోటల్ వద్ద బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు విగ్రహం వద్ద జెండాను రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్-ఎస్ చెంగయ్య అధ్యక్ష వహించారు. బృందానికి ఆత్మకూరుకు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. పోరంబోకు భూముల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని, దళితులకు శ్మశాన స్థలం ఇవ్వాలని కోరారు. తమకు రూ.21 వేల వేతనం ఇవ్వాలని కార్పొరేషన్ విలీన గ్రామాల పారిశుధ్య కార్మికులు వినతిపత్రం ఇచ్చారు. సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, ఎం.పకీరయ్య, నాయకులు వివి జవహర్లాల్, టి.శ్రీరాములు, షేక్ జానీబాష, ఎం.చలపతిరావు, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద యాత్రకు సిపిఎం శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. అక్కడ నుంచి మోటార్‌సైకిల్ ర్యాలీతో ఉండవల్లి సెంటర్ వరకు బస్సుయాత్రగా తోడ్కొని వచ్చారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. తాడేపల్లి రైల్వే స్థలాల్లోని పేదలు అర్జీనివ్వగా దీనిపై ఎంఎ గఫూర్ మాట్టాడుతూ ప్రభుత్వం వెంటనే రైల్వేకు భూమి విలువ చెల్లించి అదే భూములకు అక్కడ నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి పాల్గొన్నారు. వేదికపైకి వక్తలను సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ఆహ్వానించారు.

పాలస్తీనాపై కాల్పులను నిలిపివేయండి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ నిర్వహిస్తున్న యుద్ధోన్మాద వైఖరిని విడనాడలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. స్థానిక కొత్తపేటలోని సిపిఐ కార్యాలయంలో గురువారం వామపక్ష పార్టీల జిల్లా నాయకుల సమావేశం జరిగింది. సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ జిల్లా కార్యదర్శి మన్నవ హరిప్రసాద్, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నెల రోజులుగా ఇజ్రాయెల్ సేనలు పాలస్తీనా ప్రజలపై దారుణ హత్యాకాండను కొనసాగిస్తుందన్నారు. పాలస్తీనాలోని గాజా ప్రాంతం మొత్తాన్ని 'ఓపెన్ జైలు'గా చేసి తాగునీరు, ఆహారం, మందులు, విద్యుత్ బంద్ చేసి ప్రజలు ఆకలితో బలయ్యేటట్లు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రజలకు సంఘీభావ

విలేకర్లతో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జిల్లావ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజలు అందరూ పాల్గొని ఖండించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో, సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నాయకులు అరుణ్ కుమార్, సిపిఐ (ఎంఎల్) లిమిరేషన్ జిల్లా కార్యదర్శి ఎంపి.రాందేవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు లోకం భాస్కరరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో జోసఫ్‌కుమార్

దొంగ మస్టర్లు వేస్తే కఠిన చర్యలు

డ్వామా పిడి జోసఫ్ కుమార్

22మంది నుండి రూ.71,022 రికవరీకి ఆదేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పనుల్లో దొంగ మాస్టర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పిడి జోసఫ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. సత్తెనపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక గురువారం నిర్వహించారు. ఏప్రిల్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు 1705 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల 63 లక్షల 88 వేలు మేర ఉపాధి పనులు జరగగా, 71 వేల 22 రూపాయలు మేర అవినీతి జరిగినట్లు గుర్తించారు. 22 మంది ఉపాధి సిబ్బంది నుండి రికవరీ చేయాలని జోసెఫ్ కుమార్ ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఫోటోలు సక్రమంగా అప్ లోడ్ చేయడం లేదని, అలాంటి అక్రమాలకు పాల్పడ్డితే ఫీల్డ్ అసిస్టెంట్లను తొల గిస్తామని హెచ్చరించారు. ప్రజావేదికలో జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి విజయ కుమారి, ఉపాధి హామీ పథకం అబుడ్స్ మెన్ మీరావలి పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పొన్నూరు రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ అన్నారు ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దుకాణదారులు నియమ నిబంధనల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు రెండు దుకాణాల మధ్య మూడు మీటర్లు దూరం ఉండాలని అన్నారు.

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డికి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సం యుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ళ నిర్మణాలతో పాటు లేఅవుట్‌లలో అభివృద్ధి, మౌలిక సౌక ర్యాలు పనులు పూర్తి చేసేందుకు అధికారులతో కలసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫ రెన్స్‌లో జడ్పీ సీఈఓ మోహనరావు, హౌసింగ్ పీడీ వేణు గోపాల్, పశుసంవర్ధకశాఖ జెడీ జెపీ వెంకటేశ్వర్లు, వ్యవ సాయశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన సంయుక్త కలెక్టర్

నడింపాలెంలో తాగునీటి బోర్లు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నడింపాలెంలో గ్రామంలో మూడు తాగునీటి బోర్లు వేశారు. జలజీవన్ మిషన్ పథకం కింద ఒకటి, జి. పద్మారాణి తన తండ్రి వి.లింగయ్య జ్ఞాపకార్థం మరోటి, ఎంపిపి ఇంకో బోరు మొత్తం మూడింటిని సర్పంచ్ లాం రత్నకుమార్ ఆధ్వర్యంలో గురువారం బోర్లు వేశారు. ఎంపిటిసి వాసమళ్ళ మాణిక్యరావు, సొసైటీ అధ్యక్షులు ఆళ్ళ వీరస్వామి, ప్రత్తిపాడు మండలం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ వాసిమళ్ళ అమతయ్య పంచాయతి కార్య దర్శులు ఎస్‌కె కాజా వలి,రోజ ప్రకాష్ పాల్గొన్నారు.

బోర్లు వేయిస్తున్న కార్యదర్శులు

నేడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గుంటూరు: గుంటూరు ఆర్టీసి డిపో మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రామ్ నిర్వ హిస్తున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ యస్.కె. అబ్దుల్ సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు-హైదరాబాద్, గుంటూరు-తెనాలి, గుంటూరు-విజయవాడ, గుంటూరు-విశాఖ పట్నం రూట్లలో తిరుగుతున్న బస్సుల గురించి, సిబ్బంది పనితీరుపై ప్రయాణికులు 99592254 21 నంబర్‌కు ఫోన్ చేసి తమ సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మరియు బస్సు సమయ పాలనలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు డయల్ యువర్ డి.ఎం కార్యక్రమంలో నిర్వహించ నున్నట్లు నరసరావుపేట ఎపిఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ వీరస్వామి తెలిపారు. పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీసుల పట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై. 9959225428 నేడు ఉదయం 11 గంటల నుండి 12 వరకు సంప్రదించాలన్నారు.

లోడ్ లారీని ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రయాణికులతో వెళుతున్న ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి లారీని ఢీ కొట్టిన సం ఘటన యడ్లపాడులోని ఎర్ర కొండ సమీపంలో గురువారం ఉదయం జరిగింది. నెల్లూరు నుంచి రాజమండ్రికి కలపలోడుతో వెళ్తున్న లారీని యడ్లపాడు వంతెన వద్ద వేగంగా వస్తున్న బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది. గురువారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో 16 నంబర్ హైవేపై ఈ ప్రమాదం జరిగింది. బస్సు ముందుభాగం దెబ్బతింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటు నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రయాణికులను మరో బస్సులో తరలించారు. హైవే పోలీసులు సంఘటనా స్థలానికి చేరు కుని ట్రాఫీక్‌ను క్రమబద్ధీకరించారు. గాయాలైన వారిని 108 వాహన సిబ్బంది ప్రాథమిక చికిత్స అనంతరం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 26,570
మిర్చి ఎగుమతి	: 27,153
మిర్చి నిల్వ	: 9,737

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 23,500
నెం.5	18,700 - 21,200
273	15,000 - 15,000
341	8,000 - 21,000
4884	15,000 - 21,500
	నాన్ ఎసి
తేజ	8,000 - 24,000
బడిగి	8,500 - 24,200
దేవనూరు డీలక్స్	10,000 - 20,000
తాలుకాయలు	6,000 -14,000
	ఎసి
334	11,000 - 22,200
341	16,500 - 21,500
4884	10,000 - 21,000
తేజ	11,800 - 24,000
బడిగి	15,000 -19,000
దేవనూరు డీలక్స్	18,000 - 20,000
తాలుకాయలు	6,500 -11,500

మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పెదనందిపాడు: మండల సర్వసభ్య సమా వేశం గురువారం మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీపీ టి.హెప్సిబా అధ్యక్షతన జరిగింది, వివిధ శాఖల పని తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు, పంచా యతీరాజ్ శాఖ ఏఈ ని కట్రపాడు పరిధిలో మంజూరైన గ్రాంట్స్, అభివృద్ధి పనుల గురించి ఎంపిటిసి చెల్లి లక్ష్మి వివ రాలు అడిగారు.

ఉప్పలపాడు లో అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో అక్రమ మద్యం నిలవ ఉంచిన దేవరకొండ పోలయ్య ను పొన్నూరు ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీస్ుకున్నారు, అతని వద్ద నుంచి 9 మద్యం క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసు కున్నారు, ఈ దాడిలో ఎక్సైజ్ సీఐ ఎం సుకన్య, ఎస్సై గీతిక పాల్గొన్నారు, కేసు నమోదు చేసి నిందితుని బాపట్ల కోర్టులో ప్రవేశపెట్టారు.

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET.
IP.NO:-20/2022

Between:-
చిలమకూరి వెంకట్రావు ...పిటిషనర్
V/s
సోము నాగేశ్వరరావు మరియు 21 మంది ఇతరులు ...రెస్పాడెంట్స్

R6) ధూళిపాళ్ల సురేష్‌బాబు S/o Unknown
డోర్ నెం.2-3-38/42, సింధు స్కూల్ ఎదురు,
కరెంటు ఆఫీసు దగ్గర, రాజేష్ ఎన్‌క్లేవ్,
నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

సదరు పై నెం. ఐపి దావాలో పిటిషనర్ తనను ఇన్సాల్వెన్సీగా డిక్లేర్ చేయమని కోరుతూ దాఖలు చేయగా సదరు పిటిషన్‌లో లకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది. 16-11-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.ని లకు మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా.ది.16-11-2023

ఇట్లు
శ్రీరామినేని ప్రసాద్,
పిటిషనర్ తరపు న్యాయవాది, నరసరావుపేట,
Cell.No:- 8341303388, 8106760799.

పట్టాదారుని పాస్ పుస్తకాలు పోయినవి

అమరావతి మండలం జూపూడి గ్రామానికి చెందిన నలుకుర్తి జోసఫ్ శాస్త్రి అమ్మమ్మ లేటు ఏకుల మణిమ్మ జూపూడి గ్రామ సర్వేనెంబర్ 144-2 1.74 సెంట్లు సంబంధించిన పాస్ పుస్తకం ఖాతా నెంబర్ 820 గల పుస్తకం జూపూడి నుంచి అమరావతి బస్సులో వెళుతుండగా ఒరిజినల్ పాస్ పుస్తకాలు పోయినవి సదరు పాస్ పుస్తకాలు దొరికినచో 9014107946 కు తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నేను, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, డోర్ నెం.1-5, కాపురస్తుడు మామిడి కృష్ణమూర్తి గారి కుమారుడు కామరాజు (ఆధార్ నెం.5239 7270 9729) గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా,

నేను దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వాసా నగేష్‌బాబు వగైరాల నుండి విక్రయం పొంది ద.నెం. 1599/2019 ఎస్.ఆర్.ఓ మంగళగిరిలో రిజిష్టరు పొందియున్నాను. సదరు ఆస్థికి లింకు దస్తావేజులు 22255/2018, 24213/2018, 4952/2001, 1925/1984 అయివున్నాయి.నేను ది.08-11-2023 న ఉదయం గం.11.00లకు ఆత్మకూరు గ్రామ సెంటర్ లో గల జిరాక్స్ సెంటర్‌కి వెళ్ళి చూసుకొనగా సదరు దస్తావేజులోని 4952/2001 పోయినది.అది గమనించి ఎంత వెతికినను దొరకలేదు.

కావున సదరు దస్తావేజు 4952/2001, ఎవరికైననూ దొరికినచో నాకుగాని, మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో అందజేయగలరు మరియు సదరు వ్యక్తికి తగు పారితోషికము యివ్వగలము.

షెడ్యూలు:- గుంటూరు డి॥ మంగళగిరి సబ్-డి, యిలాకా మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఆత్మకూరు గ్రామం డి.నెం.157, చ.గ.99.02ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:-
తూర్పు: గ.4.లు వెడల్పుగల జాయింటు బజారు హద్దు, అ.29.6 లు దక్షిణం:- గ.6లు వెడల్పుగల జాయింటు బజారు హద్దు, అ.31.0 లు పడమర:- దామర్ల ఆంజనేయులు గారి స్థలం హద్దు, అ.28.0 లు ఉత్తరం:- పెద్దిశెట్టి శ్రీనివాసరావు గారి స్థలం హద్దు, అ.31.0 లు

మంగళగిరి,
ది.10-11-2023 ఇట్లు

మామిడి కామరాజు, తండ్రి.కృష్ణమూర్తి
డోర్ నెం.1-5, ఆత్మకూరు గ్రామం,
మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
ఫోన్ నెం.9959100927

DOCUMENT MISSING

■ గుంటూరుసిటి,విద్యానగర్,3/10,ధరణిహోమ్స్ ఫ్లాటు నెం. 208రు కాపురస్తురాలు పామల సుప్రభాతరెడ్డి గారి భార్య పామల హైమావతి, అను నేను, నా స్త్రీ ద్రవ్యముతో చిన్నారిగారి శ్రీనివాసరావు గారి వలన లాం గ్రామ డి.నెం. 164రు చ.గ. 484 లును క్రయం పొంది, శ్రీ తాడికొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం. 3546/2015 రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు ది.20-10-2023 వ తేదీన నా ఇంటి వద్ద నుండి అమరావతిరోడ్డులోని చిల్లీస్‌హోటల్‌నందు పార్కు చేసియుండగా సదరు దస్తావేజు పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు అంద జేయగలరు. ఫోన్ నెం : **80746 43835**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం:130/ 2022

విజయ బ్యాంక్ పొదిలి నౌ మెర్జెడ్ ఇన్ బ్యాంక్ ఆఫ్ బరోడా రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పొదిలి ... వాది
వర్సెస్
ప్రత్తిపాటి గౌతమి మరియు ఒకరు ... ప్రతివాదులు
టు,
డి1. ప్రత్తిపాటి గౌతమి, భర్త సుబ్బారావు, సౌపాడు గ్రామం, వట్టి చెరుకూరు మండలం, గుంటూరు జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది లోను అమౌంట్ పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి మీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా 1వ ప్రతివాది అయిన మీకు దావా సమనులు జారీ నిమిత్తం తేదీ: 20-11-2023 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు మీరు గాని మీ తరుపు లాయర్ గారి ద్వారా గాని పై వారి కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసు కొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ:20 -11-2023 ఇట్లు
పొదిలి **పురాణం సుబ్రహ్మణ్యం,**
తేది:09-11-23 తాడికొండ రామ్మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్స్,
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

నాగులేరుకు జలకళ

ప్రజాశక్తి - దాచేపల్లి

వర్షాల నేపథ్యంలో దాచేపల్లి వద్ద నాగులేరు వాగు జల కళ సంతరించుకుంది. కొద్ది నెలలుగా వర్షాభావ పరిస్థితులతో మండలంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. నాగులేరు ఎండిపోవడంతోపాటు భూగర్భ జలాలూ అడుగంటాయి. ఈ నేపథ్యంలో వచ్చిన వనలతో వాగుకు నీరు చేరింది.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేటలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. ఎంఆర్‌పికే విక్రయించాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ బిల్లులు ఇవ్వాలని చెప్పారు. ఎంఆర్‌పికి మించి అమ్మితే లైసెన్సు రద్దు చేసి, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

నేడు వినుకొండలో డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజల నుండి ఆర్టీసీ సమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు వినుకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ డయల్ యువర్ డిఎం కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రయాణికుల నుండి ఫిర్యాదులు ఫోన్ ద్వారా స్వీకరిస్తామని డిపో మేనేజర్ బి.కోటేశ్వరనాయక్ గురువారం తెలిపారు. ప్రయాణికుల సమస్యలు చెప్పడంతోపాటు సలహాలూ ఇవ్వొచ్చని, 99592 25431 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

బిందు సేద్యంతో నీటి ఎద్దడిని ఎదుర్కోవచ్చు

ప్రజాశక్తి-ఈపూరు

వర్షా భావ పరిస్థితుల్లో బిందు సేద్యంతో నీటి ఎద్దడిని సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని పల్నాడు జిల్లా ఉద్యాన శాఖాధికారి బెన్ని అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లిలో మిర్చి పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని నీటి వనరులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. సస్యరక్షణ చర్యకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిశీలనలో మండల ఉద్యాన శాఖాధికారి డి.నవీన్‌కుమార్, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణుల వివరాలు నమోదు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రికార్డులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

గర్భిణులను 6 నుండి 12 వారాల్లోపు గుర్తించి వివరాలను నమోదు చేయటం ద్వారా ప్రమాదంలో ఉన్న గర్భిణులను ట్రాక్ చేయొచ్చని, తద్వారా మాతాశిశు మరణాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఒ) బి.రవి అన్నారు. మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ హనుమకుమార్‌తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ గురించి గర్భిణులకు అవగాహన కల్పించారు. 102 తల్లీబిడ్డ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్యం సిబ్బందితో సమావేశమయ్యారు. డాక్టర్ వివిఎస్ఎల్ కవిత, డాక్టర్ సాయితేజరెడ్డి, సిహెచ్ఒ హర్షవర్ధన్, సీతారావమ్మ, ఎంపిహెచ్ఎస్ పి.శ్రీనివాసరావు, సంపూర్ణ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా విక్రయిస్తే క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి - వినుకొండ

గోడౌన్‌ను పరిశీలిస్తున్న సిఐ సాంబశివరావు

అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామగ్రి నిల్వ చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వినుకొండ పట్టణ సిఐ సాంబశివరావు హెచ్చరించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న దీపావళి మందు గుండు సామగ్రి నిల్వచేసిన గోడౌన్‌ను ఆయన గురువారం తనిఖీ చేశారు. గోడౌన్ల వద్ద ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా బాణసంచాను విక్రయిస్తే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. విక్రేతలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని, దుకాణాల వద్ద నీరు, ఇసుక తదితర అగ్నిమాపక సామగ్రిని సిద్ధంగా పెట్టుకోవాలని చెప్పారు. ఈ నిబంధనలు మీరుతున్నట్లు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

భయపడితే బానిసలుగా బతకాల్సి వస్తుంది : బ్రహ్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

నియోజకవర్గంలో వైసిపి నాయకులు పెట్టించే తప్పుడు కేసులకు భయపడితే బానిసలుగా బతకాల్సి వస్తుందని, ధైర్యంగా ఎదుర్కొందామని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మాచర్ల నియోజకవర్గ స్థాయి టిడిపి, జనసేన సంయుక్త సమావేశం స్థానిక టిడిపి ఆఫీసు సమీపంలో గురువారం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచిందని, ఇంటి పన్నులు, రిజిస్ట్రేషన్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలను, ఇసుక, కంకర, పెట్రోల్, డీజిల్ తదితర ధరలన్నీ విపరీతంగా పెంచి అందరికీ సమానంగా భారాలు వేశారని ఎద్దేవ చేశారు. చంద్రబాబు మీదే తప్పుడు కేసులు పెట్టిన వారికి కింది స్థాయి నాయకులను పెద్ద లెక్కకాదన్నారు. తప్పుడు కేసులతో కొంత ఇబ్బంది ఎదురైనా అవి నిలబడేవి కావన్నారు. ఈ అరాచక పాలనను చూసి జగన్‌ను ఓడించాలనే గట్టి నిర్ణయం తీసుకున్న విజ్ఞత కలిగిన నాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. టిడిపి, జనసేన నాయకులు కింది స్థాయి కార్యకర్తలతో కలిసి పనిచేసి వైసిపిని ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలోనే వరికపూడిశెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. 6 నెలలకు ముందు చేసే శంకుస్థాపనలు మోసం అని గత ఎన్నికలప్పుడు జగన్ చేసిన విమర్శలను గుర్తు చేశారు. తొలుత పట్టణంలో ప్రదర్శన చేశారు. జనసేన జిల్లా కార్యదర్శి పి.హరి, బి.రామాంజనేయులు, జి.సాంబశివరావు, టిడిపి నాయకులు రవి, కె.శివారెడ్డి, అన్వర్ బాషా పాల్గొన్నారు.

వినుకొండ చిత్రకారునికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని గోకనకొండకు చెందిన వల్లెం కృష్ణ జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్ వద్ద చిత్రకళ నేర్చుకుంటున్న కృష్ణ ఇటీవల చోడవరం చిత్రకళా నిలయం జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీల్లో పాల్గొన్నారు. ఆయన వేసిన 'మాతృత్వం' చిత్రానికి మెరిట్ ప్రత్యేక జ్యూరీ అవార్డు దక్కింది. మొదటి ప్రయత్నంలోనే అవార్డును సాధించిన కృష్ణకు పలువురు అభినందనలు తెలిపారు.

విద్య, సామాజిక రక్షణ కోసం చట్టాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని విద్యార్థినులకు సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్ డి.నాగవెంకటలక్ష్మి సూచించారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి డి.నాగవెంకటలక్ష్మి మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం విద్య, సామాజిక రక్షణ కోసం చట్టాలున్నాయని వివరించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, వంటశాలను, ఆహారాన్ని పరిశీలించారు. పాఠశాల వెనుక మురుగు నీరు నిల్వ ఉండి దోమల బెడద తీవ్ర దుర్గంధంగా ఉండటాన్ని గమనించి ప్రిన్సిపాల్ ప్రసన్నరాణికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రభుత్వ న్యాయవాది షేక్ బాలిషేద్, సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్లు షేక్ ఖాజా,షేక్ ముబారక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి నాగవెంకటలక్ష్మి

డ్రైనేజీ కాల్వ పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి బాబులాల్ నాయక్

పశువేములలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్ : మాచర్ల మండలం పశువేములలో గురువారం సంపూర్ణ పారిశుధ్య పనులు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో రహదారికి ఇరువైపులా కంపచెట్లను జెసిబి ద్వారా తొలగింపజేశారు. డ్రైనేజీ కాల్వల్లో పూడిక తీయించారు. పనులను సర్పంచ్ కిన్నెరా దేవదానం, కార్యదర్శి పి.బాబులాల్ నాయక్ పర్యవేక్షించారు.

భూ రికార్డుల తారుమారుతో వీఆర్ఒ అక్రమాలు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని బ్రాహ్మణపల్లి వీఆర్వో నాగరాజుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు నరసరావుపేట ఆర్డీవోకు గురువారం ఫిర్యాదు చేశారు. వీఆర్వో నాగరాజు ప్రభుత్వ భూములు ఆక్రమించుకునే వారికి మద్దతుగా ఉంటూ, పట్టా భూముల రికార్డులను తారుమారు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 68, 86 బి చెరువు పోరంబోకులో వీఆర్ఒ నాగరాజు తన బంధువుల పేరుతో ఇళ్లు నిర్మించారని, రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఒకరి భూములను మరొకరి పేరుతో రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. అతనిపై చర్యలు తీసుకోవడంతోపాటు భూముల యజమానులకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు అరికట్టాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పిడిఎం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి, జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గోదా జాన్‌పాల్, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు కోటానాయక్ పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు ఫిర్యాదు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

బాస్కెట్‌బాల్ వర్సిటీ జట్టుకు ధనలక్ష్మి విద్యార్థులు

ప్రజాశక్తి-ఈపూరు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ జట్టుకు మండలంలోని ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు జి.సాల్మన్‌రాజు, కె.భానుప్రకాష్, పి.సురేష్, షేక్ చాందిని, జి.నందిని, వి.వెంకటలక్ష్మి, ఐ.తిరుపతమ్మ, కె.అఖిల ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకట్రావు గురువారం తెలిపారు. పురుషుల జట్టు కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో, మహిళల జట్టు కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు యూనివర్సిటీలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.సురేష్ కుమార్, ఎం.దాసు అభినందించారు.

సిపిఎం జాతాకు జనాదరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ వివిధ అంశాలపై ప్రజలను చైతన్య వంతం చేసేందుకు సిపిఎం రాష్ట్ర రాజకీయ ప్రచార జాతా (ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర) గురువారం గుంటూరు జిల్లా ఉండవల్లిలో ముగిసింది. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన పాలకుల తీరును నిరసిస్తూ కర్నూలు జిల్లా ఆదోని నుంచి ప్రారంభం అయిన బస్సు యాత్ర చివరి రోజు బాపట్ల జిల్లా వెల్లటూరు నుంచి గురువారం ఉదయం తెనాలికి చేరుకుంది. తెనాలి నుంచి గుంటూరు, పెదకాకాని, కాజ, మంగళగిరి, తాడేపల్లి మీదుగా ఉండవల్లి వరకు యాత్ర కొనసాగింది. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, అసమానతలు లేని అభివృద్ధి నినాదంతో చేపట్టిన యాత్ర 11 రోజులపాటు కొనసాగింది. ఈ బస్సు యాత్ర ఉండవల్లిలో గురువారం రాత్రి ముగిసింది. తెనాలిలోని అన్నాబత్తుని పురవేదిక వద్ద సభలో వివిధ సంఘాల నాయకులు యాత్రకు సంఘీభావం తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక ప్రణాళికతో రూపొందించిన ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర తెనాలి చేరిన సందర్భంగా బహిరంగ సభలో పాల్గొనేం దుకు వచ్చిన సిపిఎం అగ్ర నాయకులను పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ప్రత్యేకంగా అభినందించాయి. ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, డాల్ మిల్లు వర్కర్స్ యూని యన్, ముఠా కార్మిక సంఘం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక, ది తెనాలి ఎంప్లాయీస్ అండ్ జిడిఎస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ అండ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బృందం నాయకులు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. మున్సిపల్ కార్మికులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న

నృత్యం చేస్తున్న సిపిఎం సీనియర్ నాయకులు నికల్సన్

11 రోజుల పాటు కొనసాగిన ప్రజారక్షక భేరి యాత్ర - ఆదోనిలో ప్రారంభమై ఉండవల్లిలో ముగింపు

శ్రామికులు నాయకులకు జేజేలు పలికారు. గుంటూరులో మునిసిపల్ కార్మికులు జాతా బృందాన్ని కలిశారు. తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. పెదకాకానిలో పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్లు వినతిపత్రాలు అందించారు. మునిసిపల్ కార్మికులతో సమానంగా పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు కూడా వేతనాలు ఇవ్వాలని ఎం.ఎ.గఫూర్ డిమాండ్ చేశారు. అంగన్ వాడీ వర్కర్లకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇందుకు సుప్రీంకోర్టును అనుసరించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాజ గ్రామంలో జాతాకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి సంఘీభావం తెలిపారు. ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ అచ్యుతరావు ఆధ్వర్యంలో జాతాకు మద్దతు పలికారు. మంగళగిరి, తాడేపల్లిలో వివిధ సంఘాలకు చెందిన నాయకులు జాతా బృందానికి వినతిపత్రాలు అందించారు. రాష్ట్ర జాతాకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ నాయకత్వం వహించారు.

గుంటూరులో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య

తెనాలిలో అగ్ర నాయకులను సభా వేదికకు ర్యాలీగా తీసుకెళుతున్న పట్టణ కమిటీ సభ్యులు

కాజలో పిఎన్ఎం కళాకారుల ప్రదర్శన

కాజ సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

పెదకాకానిలో వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు

కాజలో జాతాకు స్వాగతం పలుకుతున్న ప్రజాశక్తి, ప్రజాసంఘాల నాయకులు

గుంటూరులో వినతి పత్రం ఇస్తున్న మున్సిపల్ కార్మికులు

మంగళగిరి, గుంటూరు సభల్లో హాజరైన సిపిఎం శ్రేణులు, ప్రజలు

నేడు డయిల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎపిఎస్ఆర్టీసీ తెనాలి డిపో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డయిల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని తెనాలి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని డిపో మేనేజర్ ఎ రాజశేఖర్ గురువారం ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 10 శుక్రవారం ఉదయం 10.30-11.30 గంటలవరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు తమ విలువైన సందేహాలు, సలహాలు, సూచనలు కొరకు ఫోన్ నంబరు 99592 25422 ను సంప్రదించాలన్నారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలు సహకారం ఎంతైనా అవసరమని డిపో మేనేజర్ తెలిపారు.

జిల్లా జడ్జి మాలతికి జ్ఞాపికను బహుకరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

11వ అదనపు జిల్లా జడ్జికి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్ర హైకోర్టుకు బదిలీపై వెళుతున్న 11వ అదనపు జిల్లా జడ్జి జి మాలతికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. అసోసియేషన్ హాల్లో నిర్వహించిన సభలో సత్కార గ్రహీత మాట్లాడుతూ తెనాలిలో జిల్లా జడ్జిగా పనిచేయడం మంచి అనుభూతినిచ్చిందని చెప్పారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించిన తీరును ప్రశంసించారు. మెగా లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కూడా సహకరించారని చెప్పారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వేణుగోపాలరావు మాట్లాడుతూ బెంచ్ అండ్ బార్ పదానికి జడ్జి మాలతి మంచి నిర్వచనాన్ని ఇచ్చారన్నారు. బార్ అసోసియేషన్ కు కూడా ఆమె అందించిన సహకారం గొప్పదన్నారు. ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె చంద్రశేఖర్, హెచ్ గౌరీ శంకర్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ జస్వంత్ రావు

25 రకాల సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్న 25 రకాల సంక్షేమ పథకాలను, వాటి లబ్ధిదారుల వివరాలను ప్రతి సచివాలయంలోనూ ప్రదర్శించి, వాటిపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎం జస్వంత్ రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఐతానగర్ లింగారావు సెంటర్లోని సచివాలయంలో ప్రదర్శించిన సంక్షేమ పథకాల బోర్డులను కార్యక్రమం ప్రత్యేక అధికారి కె గాయత్రీ దేవి తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. పథకాల అమలులో పారదర్శకత కోసం సచివాలయాలలో వాటి వివరాలు, లబ్ధిదారుల వివరాలు ప్రదర్శనగా ఉంచుతున్నట్లు చెప్పారు. అర్హులై ఉండి లబ్ధి పొందని వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి, పార్టీ నాయకులు ఎం శేషాచలం, జాయింట్ కన్వీనర్ ఎన్ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గెడ్డటి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హితంగా దీపావళి

నెహ్రూనికేతన్ లో 'స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి'

ప్రజాశక్తి-తెనాలి

దీపావళి పర్వదినాన్ని పర్యావరణ హితంగా జరుపుకోవాలని కోరుతూ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూనికేతన్ విద్యాసంస్థలలో 'స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి' పేట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ 2.0 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహనలో పర్యావరణ కార్యదర్శులు మాట్లాడుతూ రసాయనాలతో కూడిన క్రాకర్స్ వాడటం ద్వారా వాతావరణం కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని, పర్యావం ˊణాన్ని పరిరక్షించుకుంటూ పండుగ వేడుకలు జరుపుకో వాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణహిత దీపావళికి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పారిశుధ్య పర్యావరణ కార్యదˊర్శులు జి నాగేశ్వరరావు, పి శాంత కుమారి, ఎం శాంతి ప్రియదర్శిని, కె సంధ్య, ఎన్ ప్రవీణ్ కుమార్, డి ప్రవీణ కుమారి, సాగరయ్య, కె సురేష్, కె శ్రీనాథ్, వై నాగ మల్లేశ్వరరావు, జి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పర్యావరణ హిత దీపావళి పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ అధికారులు

నివాసయోగ్యంగా లేని టిడ్కో, జగనన్న కాలనీల గృహాలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నవంబర్ 15వ తేదీ ప్రజారక్షణభేరి సభను జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్లలో గురువారం రెండో రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల సభ్యులు ఏపూరి గోపాలరావు ముఖ్య అతిథిగా హాజరై పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలో టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ప్రతిపక్ష, పాలక వర్గాలు ఇళ్ల పంపిణీ లో భాగంగా టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలు కేటాయించినప్పటికీ అవి నివాసయోగ్యంగా లేవని అన్నారు. అసంపూర్తిగా ఉన్నాయని వీటిని పూర్తి చేసి వెంటనే ఇస్తానని పాలక పక్షాలు పదేపదే చెబుతున్నప్పటికీ ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదని, పేదవాడి ఇంటి కల కలగానే మిగిలి పోతోందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ తో నిత్యం రద్దీగా ఉంటుంటే బైపాస్ పూర్తి చేయడంలో పాలకపక్షం పూర్తిగా విఫల మైందని విమర్శించారు. వెంటనే బైపాస్ పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు టి.శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, బి. వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, నాగేశ్వరరావు, సుందరరావు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలోని టిడ్కో గృహాలను సందర్శించిన సిపిఎం నాయకులు

రేషన్ ఇవ్వడం లేదని తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-నకరికల్లు

రేషన్ డీలర్, ఎమ్‌డియు వాహనదారుడు కుమ్మక్కై తమకు సుమారు నాలుగు నెలల నుంచి రేషన్ బియ్యం అందజేయడం లేదని పాపిశెట్టిపాలెం గ్రామస్తులు తహశీల్దార్ నగేష్ ఎదుట గురువారం వా పోయారు. కలెక్టర్ నిర్వహించే స్పందనలో ఫిర్యాదు చేసిన తమకు న్యాయం జరగలేదన్నారు. డీలర్ ఒకటి లేదా రెండు రోజులు బియ్యం పంపిణీ చేసి రేషన్ అయిపోయిందని చెప్పి బహిరంగంగానే బయట రూ.30కు కిలో బియ్యం అమ్ముతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు తహశీల్దార్ భరోసా ఇచ్చారు.

అగ్ని ప్రమాద బాధితుడికి కన్నా పరామర్శ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మాదల గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి గురై ఆస్తి నష్టపోయిన ఫ్యాన్సీ,కిరణా దుకాణదారుడు పొట్టి శ్రీనివాసరావు మాజీమంత్రి టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీ నారాయణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ను ఘటన సంభవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బెల్లంకొండ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నవంబర్ 11వ తేదీన హైదరాబాదులో జరగబోయే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని బెల్లంకొండ మండల ఎంఆర్పిఎస్ నాయకులు గురువారం పిలుపునిచ్చారు.అనంతరం కరపత్రాలను అంటించి పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధన మాదిగ, ఉపకులాల సుదీర్ఘకాల ఆకాంక్ష అని అన్నారు. హైదరాబాదులో మాదిగల విశ్వరూప మహాసభకు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని అన్నారు.

11న జిల్లా ఎఐటియుసి ప్రథమ మహాసభలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నరసరావుపేటలోని ఏపీ ఎన్జీవో హోమ్ ఆవరణలో ఈ నెల11వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు ఎఐటియుసి పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలు ప్రారంభం కానున్నట్లు సత్తెనపల్లి నియోజక తవర్గ అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక అమరావతి బస్టాండ్ ఆటో పాయింట్ వద్ద, గార్లపాడు బస్టాండ్, రెంటపాళ్ళ. పాకాల పాడు ఆటో పాయింట్ల వద్ద. కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

అమరలింగేశ్వర స్వామి ప్రధాన హుండీ ఆదాయం రూ.11,17,497

ప్రజాశక్తి-అమరావతి

శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన హుండీ ద్వారా 10,29,938 రూపాయలు హుండీ ద్వారా చేకూరిందని అన్నదాన హుండీ ద్వారా 87,559 రూపాయలు 41 రోజుల్లో దేవస్థానానికి సమకూరిందని ఆలయ ఈవో వేమూరి గోపి తెలిపారు. ఈ సొమ్మును ఆలయ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెదకూరపాడు గ్రూప్ దేవస్థానంలో ఈవో సత్యనారాయణరెడ్డి, చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ కౌశిక్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో 'ఆశా'ల మహా పడావ్

ప్రజాశక్తి- పెదకూరపాడు

రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం, వారాంతపు సెలవుల కోసం డిసెంబర్‌లో జరిగే కలెక రేట్ వద్ద 36 గంటల ధర్నాకు ఆశా కార్య కర్తలందరూ పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డి శివకుమారి పిలుపు నిచ్చారు. గురువారం మండలం లోని 75 తాళ్లూరు లో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ 24 రోజులు హర్యానా ఆశ వర్కర్లు సమ్మె చేసి రెండు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సాధించారని అన్నారు. కేంద్రం పనులు మాత్రం చేస్తారని మనకు మాత్రం రకరకాల పనులు పేరుతో 24 గంటలు వారాంతకు సెలవులు కూడా ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని,దాంతోపాటు రూ.10000 వేతన వస్తున్నాయని, సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఇందులో చాలామంది కుటుంబాలు కూడా గడ వటం కష్టంగా ఉందన్నారు. అందువలన వారికి సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. కేంద్రం కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు ధర్మా చేసే హక్కు లేకుండా చేస్తుందన్నారు. ఈ నేప థ్యంలో ఈ నెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే మహా పడావుకు ఆశాలందరు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేరీ ,సుమతి, రాణి, పద్మావతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో గంగిరెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన నేపథ్యంలో అరెస్టు అయి, నరసరావుపేట సబ్ జైలులో ఉన్న రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంకు చెందిన నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్య దర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు గురువారం పరామర్శించారు. టిడిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం దుర్మార్గమన్నారు. టిడిపి నేతలకు కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుందన్నారు. గంగిరెడ్డిని పరామర్శించిన వారిలో పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, టి.ఎన్. ఎస్.ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె. హనుమంతరావు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఖో ఖో పోటీలకు కారంపూడి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కారంపూడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ -14 ,అండర్ 17 విభాగాలలో బాల, బాలికల ఖో ఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లు ఎంపికలు జరిగాయి.ఇందులో భాగంగా మండలం లోని కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అండర్-14 విభాగం లో రైనపాల్, ,అశ్వని, అండర్-17 విభాగం లో నాగవర్ధన్, కామాక్షి, అనూషలు ఉమ్మడి గుం టూరు జిల్లా జట్ల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. గురు వారం అభినందన సభ జరిగిందని, ఈ నెలలో అండర్-14 విభాగం వారు చిత్తూరు జిల్లా బంగారు పల్లి లో జరుగు పోటీల్లో, అండర్-17 విభాగం వారు కాకినాడ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడా పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, స్వర్ణ రాజు తెలిపారు.

పెదకూరపాడు హై స్కూల్లో ఆటలు పోటీలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హైస్కూల్లో గురువారం విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ ,వాలీబాల్, క్రికెట్, కుర్చీలాట ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల డ్రిల్ మాస్టర్ నాగరాజు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి 14వ తేదీన బహుమతులు అందిస్తామని తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ దౌర్జన్యం తగదు : పాపిశెట్టిపాలెం గ్రామస్తులు

ప్రజాశక్తి-నకరికల్లు

మండల ఉపాధి హామీ పథకంలో కుంకలగుంట ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు దౌర్జన్యం ఎక్కువైందని పాపి శెట్టిపాలెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని, ఎవరైనా పనికి వెళితే వారి పని డబ్బులను మాయమాటలు చెప్పి ఫీల్డ్ అసిస్టెంట్ ధమ్మవలం కోటేశ్వరరావు, వాలంటీర్ సుధాకర్ రెడ్డిలు తమ నుంచి వేలిముద్రలు తీసుకుని డబ్బులు డ్రా చేసుకుంటున్నారని, ఇష్టానుసారం మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌కు అనుకూలంగా ఉన్నవారు ఉపాధి పనికి రాకపోయినా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని, నెలల తరబడి పనికి పోయిన తమ ఖాతాలో మాత్రం జమ కావడంల లేదని చెప్పారు. ఈ విషయమై ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని గ్రామస్తులు ఎపిఒ రామకష్ణ ఎదుట వాపోయారు. గతంలో కుంకులగంటలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, కోటేశ్వరరావు, వాలంటరీ సుధాకర్ రెడ్డి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమకు న్యాయం జరగలేదని చెప్పారు. కుంకులగుంట నాయకులు కొంతమంది బెదిరింపులకు దిగారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం కింద హార్టికల్చర్ లో తమ పేర్లు నమోదు చేసి బిల్లులు తీసుకుంటున్నారని గ్రామానికి చెందిన మహిళ తెలిపింది. ఈ విషయమై ఎపిఒను ప్రశ్నించగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేసే చర్యలు తీసుకుంటానని చెప్పారు. తమ సమస్యను పరిష్కరించకపోతే ప్రజా సంఘాలతో కలిసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు.

ఎపిఒ రామకృష్ణకు తమ సమస్యలను వివరిస్తున్న గ్రామస్తులు

నేటి విద్యార్థులే భావి రచయితలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం ద్వారానే భావి తరం రచయితలు రూపుదిద్దుకుంటారని పెదకూరపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.వి. రమణ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో పెదకూరపాడు మండల స్థాయిలో పాఠశాల, కళశాల విద్యా ర్థులకు 'కథ చెప్పండి, కథ రాయండి' పోటీలు జరి గాయి. జెడ్ పి హెచ్. పాఠశాలలో పోటీలను రమణ ప్రారం భించారు. గారపాడు, 75 త్యాళ్ళూరు, పెదమక్కెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, పెదకూరపాడు కాక తీయ, విజవిద్యావిహార్, సెంట్ ఆన్స్ , 75త్యాళ్ళూరు శ్రీవివేకానంద విద్యాసంస్థల నుండి 60 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. దాసరి వినోద్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో అరసం కార్యదర్శి కె. శరత్ , రిటైర్డ్ ఉపాధ్యాయులు పేరేచర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు రామకృష్ణ

ప్రజారక్షణభేరిపై ప్రచారం

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని వెలవర్తిపాడులో గురువారం సాయంత్రం ప్రజారక్షణ భేరిపై అవగాహన కార్యక్రమం జరిగింది. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 15వ తేదీన విజయవాడ సింగ్‌నగర్ వద్ద ఎంబి స్టేడియం ఆవరణలో ఉదయం 10 గంటలకు జరిగే బహిరంగ సభ కు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇమామ్, షరీఫ్ పాల్గొన్నారు.

చొక్కా ఆశీర్వాదం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆంద్ర మాల్యాద్రి తదితరులు

ప్రాతూరులో చొక్కా ఆశీర్వాదం వర్థంతి సభ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న మతోన్మాద బిజెపిని వ్యతిరేకించాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి అన్నారు. గురువారం ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు సిపిఎం కార్యాలయం వద్ద, గ్రామ మాజీ సర్పంచ్ చొక్కా ఆశీర్వాదం 27వ వర్థంతి సభ జరిగింది. సిపిఎం ప్రాతూరు గ్రామ శాఖ కార్యదర్శి డోకిపర్తి రాజేంద్ర బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మల్యాద్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆశీర్వాదం చిత్రపటానికి,సిపిఎం స్తూపా నికి సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు పూలమాలవేసి, నివాళులర్పించారు. మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దేశానికి పెనుముప్పుగా మారిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ చొక్కా ఆశీర్వాదం, డోకిపర్తి చలపతిరావులతో ఉన్న అను బంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరులో సుమారు 1000 కుటుంబాల వరకు ఇసుక క్వారీ లో పనిచేసేవారని, ప్రస్తుతం వారికి పని లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం కార్పొరేషన్ పరిధిలో ఉందని చెప్పి, అధి కారులు పేదల ఉపాధి హామీ పనిని తీసివేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను, సిపిఎం నాయకులు ఎ.రామారావు, డి. కోటయ్య, రత్తయ్య, బుర్ర రాజు, రవి, శివయ్య, డోకిపర్తి దావీదు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకం లాభదాయకం

ప్రజాశక్తి-దుగ్గిరాల

పెరటి కోళ్ల పెంపకం ఎంతో లాభదాయకమని అందుకు పెద్ద మొత్తంలో పెట్టుబడి కూడా అవసరం లేదని పశువర్ధక శాఖ ఏ డి ఏ డాక్టర్ ఆర్ అపర్ణ తెలిపారు. స్థానిక పశు వైద్యశాలలో గురువారం రైతులకు కోళ్ల పెంపకం పై అవగాహన సదస్సును నిర్వహించారు జాతి కోళ్లు పెంచినట్లయితే సంవత్సరానికి 500 కోళ్లు అవుతాయని తెలిపారు రాజశ్రీ జాతి కోడి సంవత్సరానికి 180 గుడ్లు పెడతాయని, దేశీయ జాతి కోళ్ళు అయితే 60 మాత్రమే పెడతాయని తెలిపారు. 180 గుడ్లు పిల్లలుగా పొదిగినట్లయితే క్రమంగా అవి 500 కోళ్లు అవుతాయని తెలిపారు.

ఎయిమ్స్‌లో రోగులు సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-మంగళగిరి

ఎయిమ్స్ లో రోగులు పడుతున్న సమ స్యలను అధికారులు పరిష్కరించాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె విఎస్ సాయిప్రసాద్ గురువారం తెలిపారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గతంలో ఎయిమ్స్ వైద్యశాలను సందర్శించి నట్లు చెప్పారు. ఎయిమ్స్ ముఖ్య సంచాల కులు డాక్టర్ ముఖేష్ త్రిపాఠిని కలిసి, ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చి నట్లు చెప్పారు. కొన్ని ముఖ్య సమస్యలు ఈ మధ్య మళ్లీ ఎయిమ్స్ వైద్యశాలను సంద ర్శించినప్పుడు గమనించామని అన్నారు.ప్రజలు సుదూర ప్రాంతాల నుండి కర్నూలు, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాల నుండి వస్తున్నారని, ఒపి రిజిస్ట్రేషన్ కోసం వారు చాలా ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఎబిహెచ్ఎ యాప్‌లో నమోదు చేసుకోవడం చాలా సంక్లిష్టంగా ఉంటోం దని, దానికి సహాయ కేంద్రం ఉన్నా రోగులు ఇబ్బంది పడుతున్నారని, నమోదు కేంద్రా ల సంఖ్యను పెంచాలని చెప్పారు. అలాగే సాధారణంగా వచ్చే రోగులకు , చదువు లేని రోగులకు వ్యక్తిగత సహాయకులు అవసర మని, ఒపిలో ఎలా నమోదు చేసుకోవాలి, ఏ విభాగానికి ఎలా వెళ్లాలి, రక్త పరీక్షలు, మందులు తీసుకోవటానికి , అడ్మిట్ అవ్వటానికి వచ్చే రోగులకు సహకరిం చాలని కోరారు. రక్త, మూత్ర పరీక్షలు చేసే చోట చాలా ఆలస్యం అవుతోందని, పరీక్ష చేసే కేంద్రాల సంఖ్యను పెంచాలని, రిపోర్టు లను త్వరగా ఇచ్చే విధంగా చూడాలని, స్కానింగ్ కేంద్రాలను, సిబ్బందిని పెంచాలని, స్కానింగ్‌కు రెండుమూడు నెలల తర్వాత అపాయింట్ మెంట్ ఇస్తున్నారని కొంతమంది రోగులు చెబుతున్నారని తెలిపారు. ఆపరేషన్ల కోసం కూడా చాలా మంది రోగులు ఎదురు చూస్తున్నారని, అత్యవసర సేవలు ఇంకా మెరుగు పరచాలని కోరారు. ఆసుపత్రిలో హృద్రోగ నిపుణులు లేరని, త్వరగా వారిని నియ మించాలని ప్రజలుక కోరుతున్నారు. కేన్సర్ విభాగం, పిల్లల ఆపరేషన్ విభాగం ప్రాచుర్యం లోకి తీసుకు రావాలని,ముఖ్యంగా రవాణా సౌకర్యాలు ఇంకా మెరుగు పరచాలని, సాయంత్రం 6 గంటల తరవాత బస్సు సౌకర్యాలు అందుబాటులో లేవని అన్నారు. ఎయిమ్స్‌కు ముఖ్యంగా తాగునీటి వసతిని త్వరగా కల్పించాలని అన్నారు. గతంలో తాగునీటి సౌకర్యం కలిపిస్తున్నట్లుగా అధికారులు, మంత్రులు చెప్పి నప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. సందర్శకుల కోసం, వైద్య పరీక్షల కోసం రెండుమూడు రోజులు ఉండాల్సిన వారి కోసం వసతి సౌకర్యం కల్పించాలని కోరారు.

స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వండి

ప్రజాశక్తి - తాడికొండ

ఈ నెల 27,28 వ తేదీల్లో జరిగే 48 గంటల మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మినారాయణ అన్నారు. గురువారం తాడికొండ సినిమాహల్ వద్ద జరిగిన సిఐటియు మండల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లక్ష్మినారాయణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని కోరారు.8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టడం వలన కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చడానికి తప్ప కార్మికులకు ప్రయోజనం లేదన్నారు .కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ వలన కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. 72 రకాల పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు స్కీం వర్కర్లకు పని భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలన్నారు. సాంకేతికత వలన పని భారం తగ్గాలి కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పని భారం ఎక్కువైందని అన్నారు. ప్రభు త్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న మొద్దునిద్ర నటిస్తోందని విమర్శించారు. స్కీం వర్కర్లు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయా ల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో సిఐ టియు నాయకులు సాంబశివరావు, ఎడ్లపల్లి గాంధీ రామ్మోహనరావు, రైతు సంఘం నాయకులు కె.పూర్ణ చంద్రరావు, కె.స్రవంతి, సిహెచ్ భాస్కరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దండా లక్ష్మినారాయణ

ప్రజల సంక్షేమానికి భరోసా ఇస్తాం : టిడిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ ప్రాంతంలో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో గురువారం రాత్రి "బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే ప్రజలకు తగిన భరోసా కల్పిస్తామని రవీంద్ర ఈసందర్భంగా తెలిపారు. ఈసభలో పాల్గొన్న టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు పరిచేందుకు చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉంటారని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరి భవితకు నమ్మకమైన గ్యారెంటీ ఉంటుందన్నారు. మ్యానిఫెస్టో ఇంటింటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి, కర పత్రం గురించి రచ్చ బండ కార్యక్రమంలో డాక్టర్ నిమ్మల శేషయ్య అవగాహన కల్పించారు. నగరంలో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, పూర్ టు రిచ్, బీసీ రక్షణ చట్టం గురించి వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోశయ్య

'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి' ప్రారంభం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రూరల్ గ్రామం మాచవరంలో మొట్టమొదటిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి'అనే వినూత్న నూతన కార్యక్రమానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శ్రీకారం చుట్టారు. మౌలిక సదుపాయాల కల్పన దిశగా మాచవరం గ్రామాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.32.67 కోట్ల గ్రామ ప్రజలకు నేరుగా , సంక్షేమ పథకాల ద్వారా , వివిధ మౌలిక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వంలో పూర్తి పారదర్శకంగా సుపరిపాలన చేస్తూ, అభివృద్ధే మంత్రంగా కొనసాగుతున్నా మని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల జెసిఎస్ కన్వీనర్ భవనం వంశీరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు , వైసిపి నేత షేక్ సర్దార్, మాచవరం సర్పంచ్ మిక్కిలి సునీత, ఎంపిటిసి తలతోటి ఏసు మణెమ్మ పాల్గొన్నారు.

'పల్లెకు పోదాం'

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలోని పెద నందిపాడు-1 సచివాలయ పరిధిలో 'పల్లెకు పోదాం 'కార్యక్రమం గురువారం పెదనందిపాడు పంచాయతి కార్యాలయంలో ఈవోపిఆర్డి ఎన్. సాయి లీల అధ్యక్షతన జరిగిది. ఈ సచివాలయ పరిధిలో రూ.15 కోట్లను వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టారని పంచాయతి కార్యదర్శి బి నాగయ్య తెలిపారు, 2019 నుండి 2023 వరకు ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుల వివరాలతో కూడిన పట్టికను ఆవిష్కరించారు, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎపిపి టి.హెప్సిబా, వైసిపి మండల కన్వీనర్ షేక్ కాసిం పీరా, దివ్వి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు సచి వాలయం - 1 సంబంధించి పల్లెకు పోదాం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి పచ్చి గండ్ల వినీత రాణి అధ్యక్షతన నిర్వహించి నట్లు పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పల్లవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు, తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్లకాలంలో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం నిర్వహించిన పథకాల బోర్డు ప్రదర్శన,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, 'ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే' బుక్లెట్ వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడం కార్యక్రమాలను ప్రధానంగా 'పల్లెకు పోదాం'లో నిర్వహిస్తామని చెప్పారు. 38 రకాల సంక్షేవ, అబివృద్ధికి సంబంధించి బోర్డులో ప్రదర్శించిన పథకాల వివరాలను పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణాధికారి జి .శ్రీనివాసరావు గ్రామ సభలో చదివి వినిపించారు.

జనవరి 5న తుది జాబితా విడుదల

ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలు

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో పనిచేయాలని, పారదర్శక ఓటరు జాబితా తయారీలో అందరూ భాగస్వామ్యం కావాలని పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ సూచించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ వారంలో జరిగిన అభివద్ధి ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధికి అందజేయడం జరిగిందని, వాటిపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నామని, డిసెంబర్ 2, 3 వ

ఇంజినీర్లకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న జిల్లా కలెక్టర్

తేదీలలో ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలను పోలింగ్ కేంద్ర పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు, తప్పిదాలు ముద్రించబడినా, జాబితాలో ఉన్న వారు ఏవరైనా మరణించినా, శాశ్వతంగా వలస వెళ్ళినా, అనర్హులైన ఓటర్ల వివరాలను సంబంధిత బిఎల్ఓ దృష్టికి తీసుకురావాలన్నారు. 2023 డిసెంబర్ 26 న క్లైములు, ఆక్షేపణల పై విచారణ పూర్తి చేసి, 2024 జనవరి 01న డేటాబేస్‌లో వివరాలను అప్ లోడ్ చేసి, 2024 జనవరి 05న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఎలెక్షన్ సెల్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్, రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఇవిఎంలు, వీవీప్యాట్లు మొదటి స్థాయి తనిఖీ పూర్తి చేసినందుకు బెల్ ఇంజనీర్లకు ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు.

ఓటు సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు తమ ఓటుపై సందేహాలను కేవలం ఫోన్ కాల్ ద్వారానే తెలుసుకోవచ్చని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రదాన కార్యాలయంలో ఓటర్ హెల్ప్ డెస్క్ ని కమిషనర్ ప్రారంభించారు. ఓటర్లు తమ ఓటుకు సంబంధిం చిన ఏ సందేహం ఉన్నా తీర్చడానికి వీలుగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. తూర్పు నియోజకవర్గం ఓటర్లు 0863-2345104కు పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు 2345105 నంబరకు ఫోన్ చేయాలన్నారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:30 గంటలలోపు ఈ నంబర్లు ఆందుబాటులో ఉంటాయన్నారు. సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, బయాలజిస్ట్ మధుసూధన్, మేనేజర్ శివన్నారాయణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

హోదాకు ఐక్య పోరాటాలే శరణ్యం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం అన్నిపార్టీలతో కలిసి ఐక్య పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ప్రత్యేక హోదా సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రత్యేక హోదా సాధన విద్యార్థి యువజన ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గురువారం గుంటూరులోని వైన్స్ డీలర్స్ కళ్యాణ మండపంలో ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు , విభజన చట్టం అమలు అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీనివాస్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల, విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. భావితరాల కోసం ప్రత్యేక హోదాపై రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ఐకమత్యంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. గత కొన్ని రోజులుగా 26 జిల్లాల్లో ఏదో ఒక చోట హోదా అంశంపై పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో అర్ధనగ్న ప్రదర్శనలు చేస్తే తీవ్ర ఇబ్బందులు పెట్టారని చెప్పారు 13 కోట్ల తెలుగు ప్రజలను కులాల మతాల వారిగా విడగొట్టే విధంగా పాలన సాగుతోంది. కేంద్రంలో బీజేపీ విభజించు పాలించు రీతిలో పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి కక్ష సాధింపు చర్యలపై పెట్టిన దృష్టి ప్రత్యేక హోదాపై పెడితే ఈపాటికి ఆంద్రప్రదేశ్ అభివృద్ధి చెందేదన్నారు. ఎంపీలు పార్లమెంట్లో ప్రత్యేక హోదా పై పోరాటం చేయకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అఖిలపక్ష సమావేశం నిర్వహించే దమ్ము ధైర్యం మీకుందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలకు కేంద్ర ప్రభుత్వంను చూస్తే భయమేస్తుందన్నారు. ఎమ్మెల్సీ కే ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలని ఆ పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరిని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటే ఏపీకి ప్రత్యేక హోదా రాదని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉండగా ప్రత్యేక హోదాపై ఉద్యమాలు చేసి ముఖ్యమంత్రి కాగానే మౌనం దాల్చారని అన్నారు. విభజన హామీలు, ప్రత్యేక హోదాపై పోరాటం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగామరియు జల్లికట్టు సాంప్రదాయాన్ని కొనసాగించాలని రాజకీయాలకు కులమతాలకు అతీతంగా పోరాడిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రత్యేక హెూదా మరియు విభజన చట్టం హామీలపై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. టిడిపి నాయకులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, నిమ్మల శేషయ్య, కాంగ్రెస్ నాయకులు లింగం శెట్టి ఈశ్వరరావు, జిలాని, కొరివి వినయ్ కుమార్, బిసి సంక్షేమ సంఘం నాయకులు అంగిరేకుల వర ప్రసాద్ యాదవ్ తదితరులు ప్రసంగించారు.

విధులకు హాజరుకాని బిఎల్ఓలకు షోకాజులు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికలకు ఓటర్ల జాబితా కీలకమని, తప్పులు లేకుండా జాబితా రూపొందించటంలో బూత్‌లెవల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గ బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిషనర్ కీర్తీ చేకూరితో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 27న పబ్లిష్ అయిన ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ వర్గాల నుండి అందిన అభ్యంతరాలను, నూతన దరఖాస్తులను, బిఎల్ఓలు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ఓటర్ల జాబితాపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఫారం-7ను మరింత అప్రమత్తంగా పరిశీలించి వివరాలు నమోదు చేయాలన్నారు. శిక్షణకు కార్యక్రమానికి నిర్దేశిత సమయానికి హాజరుకాని బిఎల్ఓలకు గత శని, ఆదివారాల్లో జరిగిన ఓటర్ స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌లో పోలింగ్ బూత్‌లలో విధులకు గైర్హాజరైనబీఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న బిఎల్ఓ లకు సెలవులు మంజూరు చేయాల్సి వస్తే వారి స్థానంలో ఇంచార్జి నియామకం వెంటనే జరగాలని సూపర్వైజరీ అధికారులకు స్పష్టం చేశారు. బిఎల్ఓల ద్వారా అందే దరఖా స్తులను సూపర్వైజరీ అధికారులు పరిశీ లించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె. చంద్రశేఖర్‌రావు, అదనపు కమిషనర్ లక్ష్మీ పాల్గొన్నారు.

కొండవీడు ఇఎన్‌టి వైద్యశాలలో ఉచిత సేవలు

హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహనరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉచిత వైద్యసేవలు పొందిన వారితో డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి తదితరులు

గాంధీ జయంతి సందర్భంగా తమ హాస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 255 మంది వైద్య సేవలు పొందగా వీరిలో 53 మందికి ముక్కు చెవి గొంతు వ్యాధులకు సంబంధించి శస్త్ర చికిత్సలు అవసరం కాగా వీరిలో 12 మందికి ఉచితంగా నిర్వహించిన శస్త్ర చికిత్సలు విజయవంతమయ్యాయని కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్ అధినేత రెడ్ క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. అక్టోబర్ 2న వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారు ఎప్పుడు తమను సంప్రదించిన ఆరోగ్యశ్రీ కార్డు లేకపోయినా పూర్తి ఉచితంగా పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. గుంటూరు రోడ్డులో హాస్పిటల్ స్థాపించిన గత 23 ఏళ్లుగా జాతీయ పర్వదినాలైన జనవరి 26 రిపబ్లిక్ డే, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున నిరంతరాయంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, పరీక్షలు, మందులు, చికిత్సలు ఉచితంగా చేయడంతో పాటు వినికిడి మిషన్లు అవసరమైన వారికి రాయితీపై అందజేస్తున్నామన్నారు. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన ముక్కు చెవి గొంతు వ్యాధుల బారిన పడిన వారు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. తమ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత రక్తదానం పట్ల అపోహల వీడి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

బాలల సైన్స్ కాంగ్రెస్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

బాలల 31వ సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలు గురువారం స్థానిక పాతబస్టాండ్ సెంటర్ వద్ద గల పరీక్షా భవన్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన సుమారు వంద ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. వాటిలో 7 ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. తొలుత నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ మాట్లాడుతూ బాల శాస్త్రవేత్తల ప్రాధాన్యతను, ఆవిష్కరణల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరోగ్యం కోసం ఆవరణ వ్యవస్థను అర్థం చేసుకోవటం అనేది ప్రధాన అంశంగా ఆవిష్కరణలు జరగాలని అన్నారు. గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ప్రతి ఏటా సైన్స్ కాంగ్రెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు మెంమోటోలు అందజేస్తున్న ఉప విద్యాశాఖ అధికారి, ఉర్దూ డిఐ తదితరులు

చెప్పారు. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ సైన్స్ కోఆర్డినేటర్ గౌసుల్‌మీరా, అకడమిక్ కోఆరినేటర్ అప్పారావు పర్యవేక్షించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ చూపిన గుంటూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కె.ఆర్నవ్, కంతేరు జెడ్పీ హై స్కూల్ యం.శ్రీకాంత్, ముట్లూరు జెడ్పీ హై స్కూల్ ఎస్.కె.నాగూర్‌బి, సెయింట్ లారెల్స్ ఎ.శ్రీహర్ష, యనమదల జెడ్పీహైస్కూల్ స్వర్ణదీక్ష, కొప్పురావూరు జెడ్పీహైస్కూల్ నాగశ్యామలకు ఉప విద్యాశాఖ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉర్దూ డిఐ ఖాసిం, డిసిఇబి సెక్రెటరీ లలిత ప్రసాద్ మెమోంటోలు, ప్రశంతాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా డి.శివశంకర్‌రావు, రాజబాబు, సీతారామయ్య, శాంతిప్రియ, టి.శ్రీనివాసరావు, ఎ.శ్రీనివాస రావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.